బీజేపీకి మద్దతివ్వాలి

- కేంద్ర సమాచార శాఖ మంత్రి మురుగన్

అచ్చంపేటలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి మురుగన్

తిమ్మాజిపేట/అచ్చంపేటరూరల్, మే 9 : దేశ అభివృద్ధి, భ ద్రత కోసం మరోసారి బీజేపీకి మద్దతివ్వాలని కేంద్ర సమాచార, పాడి పరిశ్రమ శాఖ మంత్రి మురుగన్ ఓటర్లను కోరారు. గురువారం రాత్రి మండలంలోని బావాజిపల్లి లో బీజేపీ అభ్యర్థి భరత్‌కు మద్దతుగా నిర్వహించిన ప్రచారంలో పాల్గొన్నారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మా ట్లాడుతూ దేశంలో పదేండ్లుగా ప్రధాని మోదీ హయాంలో అన్నిరంగాల్లో పురోగతి సాధించామన్నారు. మరోసారి మోదీకి అవకాశం ఇస్తే దేశ గతి పూర్తిగా మారుతుందన్నారు. యువకుడు, స్థానికుడైన భరత్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అలాగే అచ్చంపేట పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈనెల 11న వనపర్తికి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా పర్యటించనున్నారని విజయవంతం చేయాలన్నారు. బీజేపీ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్‌ను గెలిపించాలన్నారు. గద్వాల-డోర్నకల్ రైల్వే సర్వే పనుల కోసం అనుమతులు, నల్లమలలో అడవి బిడ్డలకు ఆయుర్వేదిక రిసెర్చ్ సెంటర్‌తో పాటు ఈ నల్లమల ఆయుర్వేద కళాశాలను తీసుకురావడాన్ని బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అంతకుముందు మండలంలోని ఉమా మహేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో దిలీప్, జెట్టివెంకటేశ్, గిరిజన మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు మంగ్యానాయక్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలాజీ, నాయకులు నరేంద్రారావు, కొండల్‌రెడ్డి, రేణయ్య, గణేశ్ మోడీ, పత్యా నాయక్, చందూలాల్ చౌహాన్, సైదులు యాదవ్, జానకి, సుగుణమ్మ, కమలమ్మ, తేజ ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే దేశానికి భవిష్యత్

- ఎక్సైజ్ శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు



వెల్దండ రోడ్‌షోలో ప్రసంగిస్తున్న మంత్రి జూపల్లి

వెల్దండ/ వంగూరు, మే 9: కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే దేశానికి మంచి భవిష్యత్ ఉంటుందని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం వెల్దండ మండల కేంద్రంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లురవికి మద్దతుగా నిర్వహించిన రోడ్ షోకు మంత్రి జూపల్లి, ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి, మాజీమంత్రి చిత్తరంజన్‌దాస్, అభ్యర్థి మల్లురవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి, ఎమ్మెల్యే కశిరెడ్డినారాయణరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత జిల్లా కావడంతో మల్లురవిని గెలిపించుకుంటే ఈ ప్రాంతం అన్నివిధాలా అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. పదేళ్ల పాలనలో దేశానికి నరేంద్ర మోదీ చేసినంది శూన్యమన్నారు. కార్యక్రమంలో వెల్దండ సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటయ్యగౌడ్, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, సంజీవ్‌కుమార్, మోతిలాల్, జంగయ్య యాదవ్, వెంకటేశ్, కడారి శ్రీనుయాదవ్, ఎర్రశ్రీను, వెంకట్‌రెడ్డి, ఖలీల్ ఉన్నారు.

వంగూరులో..

మండల కేంద్రంలో నిర్వహించిన రోడ్ షోలో మంత్రి జూపల్లి మాట్లాడుతూ బీజేపీ సర్కార్‌తో కేంద్రంలో అరాచక శక్తులు రాజ్యమేలుతున్నాయన్నారు. బీజేపీని మరోసారి నమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కేవీఎన్‌రెడ్డి, ఎంపీటీసీ రమేశ్‌గౌడ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పండిత్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ సురేందర్‌రెడ్డి, మాజీ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, నాయకులు, తదితరులు ఉన్నారు.

ఆర్ఎస్‌పీని భారీ మెజార్టీతో..

గెలిపించుకుందాం

- గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకుల ముమ్మర ప్రచారం

వెల్దండ, మే 9 : బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను అఖండ మెజార్టీతో గెలిపించుకుందామని జెడ్పీటీసీ విజితారెడ్డి, నాయకుడు గండికోట రాజు అన్నారు. గురువారం ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా మండలంలోని బండోన్‌పల్లి, వెల్దండ, లింగారెడ్డిపల్లిలో జెడ్పీటీసీ విజితారెడ్డి, తిమ్మినోనిపల్లిలో బీఆర్ఎస్ నాయకుడు గండికోట రాజు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని ఉపాధి కూలీలను, గ్రామస్తులను కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంజయ్య, నాయకులు ఆనంద్‌రెడ్డి, నర్సింహ ముదిరాజ్, విరారెడ్డి, పోమయ్య, శివ, రామచంద్రయ్య, తిర్పత్‌రెడ్డి ఉన్నారు.

పెంట్లవెల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెంట్లవెల్లిలో..

పెంట్లవెల్లి, మే 9 : నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని మండలంలోని జటప్రోల్, కొండూరు, మల్లేశ్వరం, మంచాలకట్టతోపాటు మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ శ్రేణులు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గత పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజేశ్, సురేందర్‌గౌడ్, ఎస్‌కే ఖాజా, పోతుల వెంకటేశ్వర్లు, విజయరామారావు, డాక్టర్ బ్రహ్మయ్య, రఫి, రామకృష్ణ, అబ్దుల్‌ఉస్సేన్, సుమన్‌గౌడ్, వెంకటస్వామి, గోపి, కురుమూర్తి, బాలస్వామి, శ్రీను, రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హామీలు గారడీలే..

కొల్లాపూర్ రూరల్, మే 9: కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు గారడీగా మారాయని బీఆర్ఎస్ నాయకులు రామచంద్రయాదవ్, బంగారు, భాస్కర్‌రావు, సురేంద్రరావు అన్నారు. గురువారం వారు మండల పరిధిలోని ముక్కిడిగుండం, కుడికిళ్ల, ఎన్మన్‌బెట్ల తదితర గ్రామాల్లో ఆర్ఎస్పీ గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను గంగపాలు చేసిందన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వస్తే ఫలితం లేదన్నారు. ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌కు ఓటర్లు బుద్ధి చెప్పాలంటే కారుగుర్తుకు ఓటేయాలని కోరారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, మే 9 : మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా, ఆయనను గెలిపించాలి కోరుతూ బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. తిమ్మాజిపేట, ఎదిరేపల్లితండా, ఆవంచ, తుమ్మలకుంట, మారేపల్లి తదితర గ్రామాల్లో ప్రచారం చేశారు. ఉన్నత విద్యావంతుడు, ఐపీఎస్ మాజీ అధికారి ప్రవీణ్‌కు ఓటు వేస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జోగుప్రదీప్, మాజీ సర్పంచ్ వేణుగోపాల్‌గౌడ్, స్వామి, రమాకాంత్, ఇబ్రహీం, సలావుద్దీన్ పాల్గొన్నారు.

వెల్దండ : తిమ్మినోనిపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు

తిమ్మాజిపేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పాన్‌గల్‌లో..

పాన్‌గల్, మే 9 : బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ గెలుపు కోసం మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. గురువారం మండల కేంద్రంతోపాటు కేతేపల్లి, గోప్లాపూర్, జమ్మాపూర్, శాగాపూర్ తదితర గ్రామాల్లో ప్రచారం చేశారు. కారుగుర్తుకు ఓటు వేసి ఆర్ఎస్‌పీని గెలిపించుకుందామని ఓటర్లను కోరారు.

బల్మూరులో..

బల్మూరు, మే 9 : మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్‌పీని అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. ఉపాధి కూలీల వద్దకు వెళ్లి కారుగుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, మే 9 : బీఆర్ఎస్ పాలనలో పదేండ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ఇంటింటికీ అందాయని మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పరమేశ్వర్, లింగస్వామి, మల్లేశ్ అన్నారు. కాంగ్రెస్ పాలనలో హామీలు తప్ప, అమలు ఎక్కడా లేదన్నారు. గురువారం మండలంలోని సాతాపూర్, ముష్టిపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేపట్టారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్‌పీని గెలిపించుకుందామని ఓటర్లను కోరారు.

వంగూరులో..

వంగూరు మే 9: బీఆర్ఎస్ గెలుపుతోనే నాగర్‌కర్నూల్ అభివృద్ధి చెందుతుందని వైస్ ఎంపీపీ సంధ్య నర్సింహారెడ్డి అన్నారు. నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా మండలంలోని రంగాపూర్‌లో గురువారం బీఆర్ఎస్ నేతలతో పాటు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ గెలుపు అవసరాన్ని ఓటర్లకు వివరించారు. బీజేపీ, కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్ట్రం నష్టపోతుందని ఓటర్లకు సూచించారు. కార్యక్రమంలో నాయకులు చంద్రమౌళి, శరత్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఎన్నికల సామగ్రి పంపిణీ

- ఏఆర్‌వో శ్రీను

కల్వకుర్తి రూరల్, మే 9: పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రంలో సంబంధిత అధికారులు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని కల్వకుర్తి ఏఆర్‌వో శ్రీను అధికారులకు సూచించారు. గురువారం సాయంత్రం కల్వకుర్తిలోని ఆర్డీఓ కార్యాలయంలో ఎన్నికల సామగ్రి పంపిణీ విధానంపై పంపిణీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవీఎం, వీవీ ప్యాట్, ఇతర సామగ్రిని అందించేటప్పుడు తీసుకోవాల్సిన నిబంధనలపై అవగాహన కల్పించారు. సంతకాలు, పత్రాలు అన్నీ పూర్తిగా తీసుకున్న తర్వాత, వాటిని సంబంధిత అధికారులు పూర్తిగా చెక్ చేసుకున్న తర్వాతనే వారికి కేటాయించిన స్థలాలకు వెళ్లేలా చూడాలని చెప్పారు. పంపిణీ కేంద్రంలో అధికారులు ముందుజాగ్రత్తగా సామగ్రిని, అధికారుల సంఖ్య అన్ని విషయాలను సమగ్రంగా పరిశీలించాలన్నారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు. పంపిణీ కేంద్రంలో ఎలాంటి సమస్యలు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎలక్షన్ డీటీ అనిత, సిబ్బంది తదితరులు ఉన్నారు.

అధికారులకు సూచనలు చేస్తున్న ఏఆర్‌వో శ్రీను

వందశాతం

పోలింగ్‌కు చర్యలు

- ఓటు వేసేందుకు గుర్తింపు కార్డు తప్పనిసరి
- రిటర్నింగ్ అధికారి ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, మే 9 : జిల్లా వ్యాప్తంగా వందశాతం పోలింగ్ నమోదయ్యేలా కృషి చేయాలని పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఉదయ్‌కుమార్ అధికారులకు సూచించారు. ఓటు వేయాలంటే గుర్తింపుకార్డు తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటర్లందరూ నిష్పక్షపాతంగా, స్వచ్ఛందంగా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. 18 ఏండ్లు నిండి కొత్తగా ఓటుహక్కు పొందిన ఓటర్లందరూ పోలింగ్‌రోజు బాధ్యతగా ఓటు వేయాలని సూచించారు. ఓటర్లను మభ్యపెడుతూ డబ్బు, మద్యం, ఏదైనా వస్తువుల పంపిణీ జరిగితే సీ-విజిల్ యాప్ ద్వారా ప్రజలు ఫిర్యాదు చేయాలని, వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఓటరు జాబితాలో ఉన్న ఓటర్లందరికీ ఓటరు స్లిప్పులు పంపిణీ చేస్తామన్నారు. ఓటుహక్కు వినియోగించుకొనేందుకు ఫొటోతో ఉన్న ఓటరు కార్డు లేదా ఎన్నికల సంఘం నిర్దేశించిన గుర్తింపు కార్డులో ఏదైనా ఒకదానిని పోలింగ్ కేంద్రానికి తీసుకెళ్లాలన్నారు. ఓటరు ఎపిక్ కార్డు, ఆధార్‌కార్డు, మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంకార్డు, బ్యాంక్, పోస్టాఫీస్(ఫొటోతో ఉన్నవి) పాస్‌బుక్‌లు, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆరోగ్య బీమా స్మార్ట్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్‌కార్డు, జాతీయ జనాభా రిజిస్టర్ జారీ చేసిన స్మార్ట్‌కార్డు, భారత పాస్‌పోర్ట్ ఫొటోతో ఉన్న పింఛన్‌పత్రం, ఉద్యోగులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ సంస్థలు, పబ్లిక్ లిమిటెడ్ కాంపెనీలు జారీ చేసిన ఫొటో గుర్తింపుకార్డు, చట్టసభల్లో సభ్యత్వాన్ని చూపే అధికారిక గుర్తింపు కార్డులతో ఏదో ఒక గుర్తింపు కార్డును తీసుకొని పోలింగ్‌స్టేషన్‌కి వచ్చి ఓటు వేయాలని పేర్కొన్నారు.

ఉపాధి హామీ పథకాన్ని తెచ్చింది కాంగ్రెస్సే

- మాజీ జెడ్పీటీసీ హన్మంత్ నాయక్

కొల్లాపూర్ రూరల్, మే 9 : ఉపాధి హామీ పథకాన్ని కాంగ్రెస్ పార్టీనే తెచ్చిందని మాజీ జెడ్పీటీసీ హన్మంత్ నాయక్ అన్నారు. గురువారం మండలంలోని ముక్కిడిగుండంలో కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి తరపున మాజీ సర్పంచ్ లోకేశ్, సీపీఎం నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. వారివెంట స్థానిక కాంగ్రెస్, సీపీఎం నాయకులు ఉన్నారు.

అంతర్జాతీయ మొక్కల ఆరోగ్య దినోత్సవం

బిజినేపల్లి, మే 9: మండలంలో ఖానాపూర్‌లో గురువారం సమగ్ర సస్యరక్షణ కేంద్రం హైదరాబాద్ వారి ఆధ్వర్యం లో అంతర్జాతీయ మొక్కల ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సస్యరక్షణ అధికారి సునీత మాట్లాడుతూ మొక్కలను కాపాడే అంశాలపై వివరించారు. అంతకుముందు గ్రామంలో ర్యాలీ నిర్వహించి మొక్కల సంరక్షణ గురించి గ్రామస్తులకు వివరించారు. అనంతరం గ్రామంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త రాజశేఖర్, రాధ, రవిశంకర్, సుధ తదితరులు ఉన్నారు.

ఉపాధి కూలీలకు ఓటు హక్కుపై అవగాహన

పెద్దకొత్తపల్లి, మే 9: మండల పరిధిలోని గంట్రావుపల్లిలో గురువారం ఉపాధి కూలీలకు ఓటు హక్కుపై ఏపీడీ చంద్రశేఖర్ అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం మంజు, టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేశ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే గీత కార్మికుల సంక్షేమం

నాగర్‌కర్నూల్, మే 9 : కాంగ్రెస్ ప్రభుత్వంతోనే కల్లుగీత కార్మికులకు న్యాయం జరుగుతుందని, నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి గౌడ సంఘం నుంచి పూర్తి మద్దతు ఇస్తామని రాష్ట్ర కల్లుగీత సహకార సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలరాజుగౌడ్ అన్నారు. గురువారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి, రాహుల్‌గాంధీ హామీ ఇవ్వడమే కాకుండా రిజర్వేషన్ కల్పిస్తామన్నారు. సమావేశంలో నాయకులు మోహన్‌గౌడ్, ఫకీరయ్యగౌడ్, నాగరాజుగౌడ్, సత్యంగౌడ్, భాస్కర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

అంబులెన్స్‌లో గర్భిణీ ప్రసవం

లింగాల, మే 9 : మండలంలోని అప్పాయిపల్లికి చెందిన కాట్రాజు మానస అంబులెన్స్‌లో ప్రసవం అయిన ఘటన గురువారం చోటు చేసుకున్నది. కాట్రాజు మానస పురిటి నొప్పులతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు 108అంబులెన్స్‌కు సమాచారం అందించారు. మహిళను అచ్చంపేట ప్రభుత్వ దవాఖానకు తరలిస్తుండగా పురిటి నొప్పులు అధికమవడంతో ఆశవర్కర్ సాయంతో అంబులెన్స్ సిబ్బంది మార్గమద్యలో ప్రసవం చేశారు. మగబిడ్డను జన్మనివ్వగా మేరుగైన వైద్యం కోసం అచ్చంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు సిబ్బంది లక్ష్మణ్, ఖాజా తెలిపారు.

మరోసారి పొరపాటు చేయొద్దు

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

ఊర్కొండ, మే 9 : మార్పు కోసమం టూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను తెచ్చుకొని కష్టాలు తెచ్చుకున్నామని, మరోసారి ఆ పొరపాటు చేయవద్దని బీఆర్ఎస్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా గురువారం మండలంలోని మాదారం, ఊర్కొండపేట గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతు గా రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలంటూ ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా కేవలం వ్యక్తిగత విమర్శలకు కాంగ్రె స్ ప్రభుత్వం కాలం గడుపుతున్నదన్నారు. ఐదు నెలల్లో ఏం చేశారో చెప్పడానికి కూడా ఆ పార్టీకి దమ్ము లేదన్నారు. చేతగాని పాలనతో తెలంగాణ అభివృద్ధి వెనక్కి వెళ్లిపోతుందన్నారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్‌తోనే తెలంగాణ సుభిక్షంగా ఉంటుందని, కారుగుర్తుకు ఓటేసి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్పర్సన్ శాంతకుమారి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వీరారెడ్డి, గిరినాయక్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

మల్లురవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

నాగర్‌కర్నూల్/తిమ్మాజిపేట, మే 9: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి కోరారు. గురువారం మండలంలోని పెద్దముద్దునూర్‌లో ఆయన పర్యటించారు. ఈసందర్భంగా ఉపాధి కూలీలను కలిసి వారి సమస్యలు తెలుసుకొని వారితో కలిసి పనులు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకుంటే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓటు వేసి మల్లు రవిని గెలిపించాలని కోరారు. ఈసందర్భంగా గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు మహిళలు కోలాటం వేస్తూ ఘనస్వాగతం పలికారు. ఎవరెన్ని ఎత్తుగడలు వేసినా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానంలో మల్లు రవి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తిమ్మాజిపేట మండలం మారేపల్లిలో కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి మల్లురవికి మద్దతుగా నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి గురువారం ప్రచారం నిర్వహించారు. పరిపాలనాదక్షుడైన మల్లును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే ఆరు గ్యారెంటీల అమలు

- కాంగ్రెస్ పార్టీ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి

ఊర్కొండ, మే 9 : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే ఆరు గ్యారెంటీలు అమలవుతాయని ఆ పార్టీ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శివసేనారెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నె జీవన్‌రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డితోపాటు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఎన్నికల్లో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వంశీచంద్‌రెడ్డి

గెలుపే లక్ష్యంగా ప్రచారం

ఊర్కొండ, మే 9: మండలంలోని ఇప్పపహాడ్‌లో గురువారం బీజేపీ జిల్లా నాయకులు, ముచ్చర్ల జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఉపాధి కూలీలతో మాట్లాడుతూ మోదీని మూడోసారి ప్రధానిని చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా వారికి మఫ్లర్ స్కార్ఫ్‌లు అందించారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పోస్టల్ బ్యాలెట్

కల్వకుర్తిరూరల్, మే 9: ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ కల్వకుర్తిలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం నిర్వహించారు. కల్వకుర్తి నియోజకవర్గంలో ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ ద్వారా 8వతేదీ సాయంత్రం ఐదుగంటల వరకు ఫెసిలిటేషన్ పోస్టల్ బ్యాలెట్ ద్వారా 1,497, గురువారం 93 మంది తమ ఉద్యోగులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఈనెల 10న సాయంత్రం 5గంటలకు ఉగ్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ముగుస్తుందని, పోస్టల్ బ్యాలెట్ ఓటుహక్కు ఉన్న ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఏఆర్‌వో శ్రీను పేర్కొన్నారు.

నేడే చివరి తేదీ

అచ్చంపేటటౌన్, మే 9 : ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ శుక్రవారంతో ముగిస్తుందని అచ్చంపేట అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె. మాధవి గురువారం ప్రకటనలో తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గంలోని ఫెసిలిటేషన్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటు కొనసాగుతుందన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలోని 8 మండలాల్లో 2050 పోస్టల్ ఓటర్లు ఉన్నారని, ఇప్పటి వరకు 1807 సద్వినియోగం చేసుకున్నారని, మిగిలిన వారు 10వ తేదీలోగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

లింగాలలో మోస్తరు వర్షం

లింగాలలో కురుస్తున్న వర్షం

లింగాల, మే 9 : మండలంలో గురువారం మోస్తరు వర్షం కురిసింది. ఏప్రిల్, మే నెలలో ప్రజలకు భానుడు తన ప్రతాపం చూపుతున్నాడు. దీంతో ఎండ తీవ్రతకు ప్రజలు ఉక్కిరిబిక్కిరయ్యారు. మధ్యాహ్నం 12 గంటల వరకే ఉష్ణోగ్రత 44 డిగ్రీల వరకు దాటుతుంది. వేసవిలో ముదిరిన ఎండలతో ప్రజలు అవస్థలు పడ్డారు. మంగళవారం రాత్రి, గురువారం ఓ మోస్తారు వర్షం కురవడంతో ఎండ తీవ్రత నుంచి కొంత ఉపశమనం కలిగింది. అదేవిధంగా వేసవి దుక్కులు దున్నుకొవడానికి ఈ వర్షం ఎంతో ఉపయోగపడుతుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అచ్చంపేటలో..

అచ్చంపేటరూరల్, మే 12 : మండలంలోని పద్మారం తండాలో గురువారం ఒక్కసారిగా విచ్చిన ఈదురుగాలులతో కూడిన వర్షానికి ఇద్దరి ఇంటిపై రేకులు ఎగిరిపోయాయి. స్థానికులు కథనం మేరకు కొర్రశంకర్, నేనవత్ చంద్రుల ఇండ్లపై ఉన్న రేకులు ఈదురుగాలులకు ఎగిరిపోయాయని వారు తెలిపారు. బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని తండావాసులు కోరారు.

ఆయిల్ పాం తోటపై రైతులకు అవగాహన

లింగాల, మే 9 : వేసవిలో ఆయిల్‌పాం తోటల్లో నీటి ఎద్దడి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకొవాలని ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖాధికారి లక్ష్మణ్ అన్నారు. గురువారం మండలంలోని అంబట్‌పల్లి రైతు వేదికలో జిల్లా ప్రీ యూనిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అచ్చంపేట డివిజన్ ఆధ్వర్యంలో ఆయిల్‌పాం తోటలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖాధికారి లక్ష్మణ్ మాట్లాడుతూ సాగునీటి లభ్యత కోసం ఆయిల్‌పాం ఎక్కువ దిగుబడి ఇచ్చుటకు సమృద్